ప్రజాశక్తి
తూర్పుగోదావరి
ఆదివారం
ఆగస్టు - 18
2019
పేజీలు 12

విద్యార్థుల 'పట్టా'భిషేకానికి జెఎన్‌టీయుకె వేదికైంది. 7వ స్నాతకోత్సవం వేడుకల్లో పట్టా చేతికందగానే పట్టరాని ఆనందంలో మునిగిపోయారు. 119 మంది డాక్టరేట్‌లను అందుకున్నారు. 29 బంగారు పతకాలు, 6 ఎండోమెంట్ బంగారు పతకాలను ఆయా విద్యార్థులు అందుకున్నారు. పట్టా అందుకున్న ఆనందాన్ని కుటుంబ సభ్యులతో పంచుకుంటూ విద్యార్థులు సందడి చేశారు.

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, కాకినాడ సిటీ

పట్టాలందుకున్న ఆనందంలో విద్యార్థులు

స్నాతకోత్స వేడుకలకు వస్తున్న ముఖ్య అతిథులు

వేదికపై కుటుంబ సభ్యులతో విసి రామలింగరాజు

డాక్టరేట్ పట్టా అందుకున్న ఆనంద క్షణాల్లో భార్యతో సెల్ఫీ దిగుతున్న విద్యార్థి

పట్టాభిషేకం

వేదికపై ఉన్న ముఖ్య అతిథులు

గోల్డ్‌మెడల్, డాక్టరేట్ సాధించిన విద్యార్థులు

పోజిరైన మాజీ ప్రముఖులు

'ఆదిత్య'లో ఆరుగురికి డాక్టరేట్లు

గండేపల్లి మండలం సూరంపాలెంలో ఉన్న ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న ఆరుగురు డాక్టరేట్ పట్టాలు అందుకున్నారు.రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ డిగ్రీ పట్టాలను అందజేశారు. ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, ఎసెట్ హెచ్‌ఒడిగా పనిచేస్తున్న డాక్టర్ బిఎస్ఎన్.మూర్తి, ఇసిఇ ప్రొఫెసర్ డాక్టర్ యు.రాజ్యలక్ష్మి ఆదిత్య కాలేజి ఫార్మసీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జివిఎస్.కిరణ్మయి, మెకానికల్ సివిల్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎం.అంజిబాబు, ఇంగ్లీషు ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కాంతి తిలకలు డాక్టరేట్లను అందుకున్నారు.

ఘనంగా స్నాతకోత్సవం

మొక్కలు నాటుతున్న గవర్నర్, విసి

గవర్నర్ ద్వారా గోల్డ్‌మెడల్ అందుకుంటున్న విద్యార్థి

పేదలకు సేవచేస్తా...

తల్లిదండ్రులు సత్యనారాయణ మూర్తి, ఉమల ప్రోత్సాహంతో కాకినాడ జెఎన్‌టియులో బిటెక్ చదివాను. ప్రస్తుతం మద్రాసు ఐఐటిలో ఎంటెక్ చదువుతున్నాను. సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోధించేలా చదువుతాను. ఇండియస్ ఇంజినీరింగ్ సర్వీసు (ఐఇఎస్) అవ్వాలని కోరుకుంటున్నాను. మంచి ఉద్యోగం సంపాదించాక పేదలను ఆదుకునేందుకు మంచి ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ఉంది.

- ఎన్.విశ్వర్య, గోల్డ్ మెడలిస్ట్, కాకినాడ

పట్టరాని ఆనందం

జెఎన్‌టియుకెలో పెట్రో కెమికల్ ఇంజినీరింగ్‌లో గోల్డు మెడెల్ పొందాను. గవర్నర్ ద్వారా అవార్డు అందుకోవడం మరింత ఆనందంగా ఉంది. నా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తాను. ప్రస్తుతం టిసిఎస్‌లో ఉద్యోగం చేస్తున్నాను. పెద్ద కంపెనీలో జాబ్ రావాలని ఆశిస్తున్నాను. తండ్రి జనార్దన్‌రావు, తమిళనాడు మర్చెంట్ బ్యాంకులో ఉద్యోగి. అమ్మ గృహిణి. ఇద్దరి ప్రోత్సాహంతోనే నేను ఈ గౌరవాన్ని దక్కించుకున్నాను.

- మోదుడుగు మధులత, గుంటూరు

వ్యాధులపై మరిన్ని పరిశోధనలు చేస్తా...

జబ్బులు రాకుండా ఏవిధంగా చర్యలు తీసుకోవాలనే విషయంపై రీసెర్చ్ చేశాను. పేదవారు ముఖ్యంగా జబ్బులపై ఎంతో బాధపడుతున్నారు. వారికి అవగాహన కల్పించాలి. వివిధ రోగాలపై మరింత రీసెర్చ్ చేసి పేదలు తోడ్పాటు నందించడమే నా ఆశయం. అనంతపురంలో ఎంటెక్ చేశాను. జెఎన్‌టియుకెలో రీసెర్చ్ చేశాను. నిరంతరం పలు అంశాలపై రీసెర్చ్ చేయాలనే నా ఆశయం. పిహెచ్‌డి చేయాలనే వారికి సలహాలు సూచనలు చేసి పేద విద్యార్థులకు తోడ్పడతాను.

-టి వెంకటసాయి కృష్ణ, ఒంగోలు

తండ్రి కష్టానికి ప్రతిఫలమే.. డాక్టరేట్

రాష్ట్ర గవర్నర్ ద్వారా డాక్టరేట్ తీసుకున్న సందర్భంలో నా తండ్రి కళ్లలో కనిపించిన ఆనందమే నాకు చాలా గౌరవం అనిపించింది. కడప జిల్లా ఆళ్లగడ్డ వద్ద రుద్రవరం మారుమూల గ్రామంలో నా తండ్రి నరసింహారెడ్డి, తల్లి రామలింగమ్మ వ్యవసాయం చేస్తూ కష్టపడి చదివించారు. ముందుగా నా తల్లిదండ్రుల రుణం తీర్చుకుంటాను. ఆయన కష్టానికి ప్రతిఫలమే ఈ గౌరవ డాక్టరేట్. అదీ రాష్ట్ర గవర్నర్ ద్వారా తీసుకోవడం చాలా ఆనంద మనిపించింది. మద్రాస్ యూనివర్సిటీలో బిటెక్, ఎంటెక్ చేశాను. వైర్‌లెస్ కమ్యునికేషన్‌లో 4వ, 5వ, జనరేషన్లపై రీసెర్చ్ చేశాను.

- డాక్టర్ ఎన్ఎల్ ప్రతాప్‌రెడ్డి, కడప

కష్టానికి 'డాక్టరేట్' గుర్తింపు దక్కింది..

మా కుటుంబం వ్యవసాయంపై ఆధారపడి కష్టపడి నన్ను చదివించారు. నా తల్లిదండ్రుల కష్టానికి విలువ నిచ్చి నేనూ ఎంతో కష్టపడినందుకు ప్రతిఫలంగా గవర్నర్ ద్వారా డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉంది. చెన్నైలో బి.ఫామసీ చేశాను. జెఎస్‌టియుకెలో 2011 నుంచి 2018 వరకూ ఫార్మసీపై రీసెర్చ్ చేసి డాక్టరేట్ పొందాను. భవిష్యత్తులో మరిన్ని రీసెర్చ్‌లు చేయాలని ఆశ.

- డాక్టర్ వి.షణ్ముఖం, తిరుపతి

గోల్డ్ మెడల్ దక్కడం ఆనందంగా ఉంది

గవర్నర్ ద్వారా కెమికల్ ఇంజి నీరింగ్‌లో గోల్డు మెడల్ తీసు కోవడం చాలా ఆనందంగా ఉంది. పెద్ద పెద్ద యూనివర్సిటీలో మైక్రో మాస్టర్స్ చేసి గోల్డుమెడల్ తీసుకోవాలని ఆశయం. పెద్ద కంపెనీలో మంచి ఉద్యోగం సంపాదించాలి. నా తండ్రి విజయనగరంలో ఎంపిడిఒగా చేస్తున్నారు. వారి డిపార్టుమెంట్‌లో వారి సిబ్బంది వద్ద నాగురించి పడే ఆనందమే నాకు చాలా సంతోషం. విజయనగరం మహారాజా ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ కెమికల్ ఇంజినీరింగ్ చేశాను. జెఎన్‌టియుకె అండర్ కళాశాలలో గోల్డుమెడెల్ సంపాదించడం చాలా గర్వంగా ఉంది.

- అదిభట్ల అమాష, వైజాగ్

కంపెనీ సిఇఒ నవుతా..

నా తల్లిదండ్రులు సిద్ధా రాంబాబు, సుధల ప్రోద్బలంతో జెఎస్‌టియుకెలో బిటెక్ పూర్తి చేశాను. ఇప్పుడు మెకానికల్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. రాష్ట్ర గవర్నర్ ద్వారా మెడల్ అందుకోవడం నా జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేను. రానున్న రోజుల్లో ఎంబిఎ పూర్తి చేసి దేశంలోనే ఏదొక పెద్ద కంపెనీకి సిఇఒ స్థాయి ఉద్యోగం సాధించాలని ఆశిస్తున్నాను.

- సిద్ధా హర్షిత, గోల్డ్ మెడలిస్ట్, వైజాగ్

తల్లిదండ్రులకు, గురువులకు కృతజ్ఞతలు

నా కృషికి నా తల్లిదండ్రులు సత్యనారాయణ, గురువులు డాక్టర్ మోహన్‌రావు, రిజిస్టర్ వి.వి.సుబ్బారావు ప్రోత్సాహంతోనే వారి సలహాలతో డాక్టరేట్ పొందాను. ముందుగా వారికి కృతజ్ఞతలు. జెఎస్‌టియుకె లో 2012 నుంచి 2018 వరకూ వైబ్రేషన్స్‌పై రీసెర్చ్‌చేశాను. ఎంతో ఆనందంగా ఉంది. గవర్నర్ ద్వారా డాక్టరేట్ తీసుకున్నప్పుడు చెప్పలేనంత ఆనందాన్ని నా గుండె నిండా నింపుకున్నాను.

- డాక్టర్ ఎం అంజిబాబు, కాకినాడ